నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

బుధవారం 25 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 25, 2023
JAGTIAL
పేజీలు : 12
PAGES

# హ్యాట్రిక్ విజయం మనదే

..8లో



పెగడపల్లిలో కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన నాయకులకు గులాబీ కండువా కప్పుతున్న ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

- అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్‌ను గెలిపిస్తుంది
- రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్
- పెగడపల్లిలో ఎన్నికల ప్రచారం.. కుల సంఘాలతో సమావేశం
- కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులకు బీఆర్ఎస్‌లోకి ఆహ్వానం

## చేరికల జోరు



జగిత్యాలలో పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాలలో బీఆర్ఎస్ హవా నడుస్తున్నది. ఎన్నికల వేళ చేరికల జోరు కొనసాగుతున్నది. మంగళవారం కాంగ్రెస్ నాయకులు బాబా ఖురేషి, అజిజ్ ఖురేషి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని 12,30 వార్డులకు చెందిన 50 మంది బీఆర్ఎస్‌లో చేరగా, వారికి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్‌కుమార్ కండువా కప్పి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ చేపట్టిన పథకాలకు నచ్చే వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లోకి వస్తున్నారని, అందరూ కలిసికట్టుగా పనిచేసి భారీ విజయాన్ని అందించాలని సూచించారు.

**- జగిత్యాల, అక్టోబర్ 24**




# గుండెగుండెలో గులాబీ

## బీఆర్ఎస్‌కు చెక్కుచెదరని ప్రజాదరణ

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో బీఆర్ఎస్ గడపగడపకూ చేరువైంది. నాటి ఉద్యమం నుంచి నేటి బంగారు తెలంగాణ దాకా గుండెగుండెనూ తాకింది. అందుకే ఉమ్మడి జిల్లా ప్రజానీకం ఆది నుంచీ అధినేత కేసీఆర్‌కు జైకొడుతున్నది. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుండగా, ఈ రెండు ఎన్నికలను పరిశీలిస్తే.. ప్రజాదరణ ఎంతగా ఉన్నదో అర్థమవుతున్నది. ఇదే సమయంలో గులాబీ పార్టీని ఓడించేందుకు ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ వివిధ పార్టీలతో జతకట్టినా ప్రజలు దూరం పెడుతూనే ఉన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. హస్తం పార్టీకి ప్రజల మద్దతు అంతంతే ఉండగా, కమలం పార్టీని మాత్రం దాదాపు కనుమరుగు చేశారు. ఈ నేపథ్యంలో వచ్చే నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత రెండు అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే.. 2018 – 2023 మధ్య ప్రతి నియోజకవర్గంలోనూ అంచనాలకు మించి అభివృద్ధి జరిగిందని, ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందాయని, అందుకే గతం కన్నా ఈ సారి అదనపు మద్దతు పెరుగుతుందన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టోకు ఊహించని స్పందన వస్తుండగా, అనుకున్న ప్రకారం ఓట్లు వస్తే బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లాలో మరో రికార్డును సొంతం చేసుకుంటుందని చెబుతున్నారు.

**- కరీంనగర్, అక్టోబర్ 24**
**(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

- ఏయేటికాయేడు పెరుగుతున్న మద్దతు
- 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తీర్పుతో స్పష్టం
- అందుకో లేనంత దూరంలో బీజేపీ, కాంగ్రెస్
- ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆ పార్టీలను దూరం కొట్టిన ప్రజలు
- గడపగడపకూ చేరువైన గులాబీ పార్టీ
- గడిచిన ఐదేండ్లలో ఊహించని ప్రగతి
- కండ్లముందే అభివృద్ధి, సంక్షేమం
- ఇటీవలి మ్యానిఫెస్టోపై జోరుగా చర్చ
- ఈసారి మరింత మద్దతు పెరుగుతుందనే అంచనాలు
- ప్రగతి ఫలాలు కారుకు కలిసి వస్తాయంటున్న రాజకీయ విశ్లేషకులు

మధ్యపేజీలో..

# కాంగ్రెస్ వస్తే మళ్లీ అంధకారమే

- వ్యవసాయానికి 3గంటల కరెంటే అంటున్నరు
- వాళ్లను నమ్మితే రాత్రిపూట లైట్లు పట్టుకొని బాయికాడికి పోయే రోజులొస్తయి
- బీఆర్ఎస్ పాలనే మనకు శ్రీరామరక్ష
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్
- బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ తరపున కథలాపూర్‌లో ప్రచారం

2లో..



కథలాపూర్ : బట్టల దుకాణంలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, చిత్రంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, నాయకులు

## ‘బండి’ని నమ్మితే నట్టేట ముంచిండు

..వివరాలు 2లో

..లోపలిపేజీల్లో

## అంబరాన్నంటిన దసరా సంబురం

దసరా సంబురాలు అంబరాన్నంటాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోమ, మంగళవారాల్లో ఘనంగా జరిగాయి. సోమవారం పెద్ద ఎత్తున జరగ్గా, సాయంత్రం ‘రామ్‌లీల’కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆయుధ, వాహన పూజలు, దర్శనాలతో దేవాలయాలు కిటకిటలాడాయి. కరీంనగర్ మార్క్‌ఫెడ్ మైదానంలో మంత్రి గంగుల కమలాకర్, గోదావరిఖనిలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి.. కరీంనగర్‌లోని శ్రీపురం కాలనీలో రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్‌తో కలిసి మంత్రి కొప్పుల ఈశ్వర్, ఆయాచోట్ల ఎమ్మెల్యే అభ్యర్థులు, ఎమ్మెల్సీలు, జడ్పీ అధ్యక్షులు పాల్గొన్నారు.

**- జగిత్యాల/ధర్మపురి/మెట్‌పల్లి, అక్టోబర్ 24**



కోరుట్ల: మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్యకు జమ్మి ఆకు పెట్టి అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్